## రోడ్డు మధ్యలో బారికేడ్‌ల ఏర్పాటు

- నమస్తే తెలంగాణ కథనానికి స్పందన

రోడ్డు మధ్యలో ఏర్పాటు చేసిన బారికేడ్

ఇచ్చోడ, జూన్ 2 : మండల కేంద్రంలోని ప్రధాన రహదారి పై వాహనదారులు, చిరు వ్యాపారులు రోడ్డుకు ఇరువైపులా మధ్యలో వాహనాలు నిలిపివేయడంతోపాటు తాత్కాలిక దుకాణాలు ఏర్పాటు చేయడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతోందని మే 28వ తేదీన నమస్తే తెలంగాణలో 'ట్రాఫిక్‌కు ఆటంకం' అనే కథనం ప్రచురితమైంది. స్పందించిన పోలీసులు, గ్రామ పంచాయతీ సిబ్బంది సోమవారం రోడ్డు మధ్యలో ట్రాఫిక్ బారికేడ్‌లు ఏర్పాటు చేసి వాహనాలు నిలిపి వేయకుండా మధ్యలో తాడు కట్టారు. దీంతో ప్రయాణికులకు ఆటంకం తొలగిందని స్థానికులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## బాబెర తండాగా పేరు మారుస్తూ నోటిఫికేషన్ జారీ

ఎమ్మెల్యేను సన్మానిస్తున్న బాబెర తండా గ్రామస్తులు

బోథ్, జూన్ 2 : లంబాడీ తండా పేరును బాబెర తండాగా మారుస్తూ ప్రభుత్వం సోమవారం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. బోథ్ మండలంలోని లంబాడి తండాను బాబెర తండాగా పేరు మార్చాలని కోరుతూ పలుమార్లు గ్రామస్తులు ప్రభుత్వానికి విన్నవించారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌కు సైతం ఈ విషయమై వినతి పత్రం అందజేశారు. ఎట్టకేలకు ప్రభుత్వం పేరు మారుస్తూ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపి, శాలువాతో సత్కరించారు. ఇక్కడ గ్రామ పెద్దలు ఉన్నారు.

## వాహనాల దొంగల ముఠా అరెస్ట్

ముఠా సభ్యుల అరెస్టు చూపుతున్న పోలీసులు

నిర్మల్ అర్బన్, జూన్ 2: నిర్మల్ పట్టణంలోని పలు చోట్ల దొంగతనాలకు పాల్పడుతున్న బైక్ ముఠాను అరెస్ట్ చేసినట్లు పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. మహారాష్ట్రలోని హిమాయత్ నగర్‌కు చెందిన జాదవ్ గంగాదర్, గణేష్, దిగంబర్‌లు ముగ్గురు ముఠాగా ఏర్పడి జల్సాలకు అలవాటు పడ్డారు. వచ్చే డబ్బులు సరిపోకపోవడంతో సులభంగా డబ్బులు సంపాదించాలనే క్రమంలో మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడ్డారు. దొంగతనాలు చేసిన చోట మళ్లీ చేస్తే దొరికిపోతామని గంగాధర్ జీవనోపాధికి నిర్మల్‌కు వచ్చి మేస్త్రి పని చేస్తున్నాడు. పాత ఇద్దరు స్నేహితులు కలిసి నిర్మల్‌లో వివిధ ప్రాంతాల్లో డమ్మీ తాళం చెవులను ఉపయోగించి ఎనిమిది మోటార్ సైకిళ్లను దొంగతనం చేశారు. వీటిని విక్రయించే క్రమంలో బంగల్‌పేట్ వద్ద పోలీసులకు దొరికిపోయారు. వీరి వద్ద నుంచి ఎనిమిది బైక్‌లు, ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

## ట్రాక్టర్ బోల్తాపడి డ్రైవర్ మృతి

జుగ్గక శ్రీనివాస్ (ఫైల్)

బోథ్, జూన్ 2 : పిప్పల్‌దరి గ్రామ సమీపంలో పానాది వద్ద ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడి ఒకరు మృతి చెందారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం, జుగ్గక శ్రీనివాస్(26) రైతు పెందుర్ భీంరావ్ చేనులో దుక్కి దున్నడానికి వెళ్తుండగా ఆదివారం రాత్రి 9 గంటల సమయంలో పానాది దగ్గర అజాగ్రత్తగా నడపడంతో ట్రాక్టర్ అదుపు తప్పి ఒరెలో బోల్తా పడింది. తీవ్ర గాయాల పాలైన శ్రీనివాస్‌ను బోథ్ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## చెక్‌పోస్టు తనిఖీ చేసిన ఎస్పీ

సారంగాపూర్, జూన్ 2 : మహారాష్ట్ర సరిహద్దు అయిన రాంసింగ్‌తండా చెక్‌పోస్టును సోమవారం ఎస్పీ జానకి షర్మిల ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నిర్మల్ జిల్లాలో గోవుల అక్రమ రవాణాను అరికట్టడానికి రాష్ట్ర సరిహద్దు వద్ద చెక్‌పోస్టును ఏర్పాటు చేశామన్నారు. 24/7 నిరంతర పర్యవేక్షణలో ఉండే విధంగా ప్రత్యేక చెక్‌పోస్టుల్లో పోలీసు, పశుసంవర్ధక శాఖ సిబ్బందితో షిఫ్టులవారీగా సమన్వయంతో విధులు నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం పోలీసు సిబ్బందికి సూచనలు చేశారు. ఇక్కడ పోలీసు సిబ్బంది ఉన్నారు.

## ఎనిమిది ఎద్దులు స్వాధీనం

ఎదులాపురం, జూన్ 2: మహారాష్ట్ర నుంచి సరైన ధ్రువపత్రాలు లేకుండా తీసుకొచ్చిన ఎనిమిది ఎద్దులను స్వాధీనం చేసుకున్నామని వన్ టౌన్ సీఐ బీ సునీల్ కుమార్ తెలిపారు. స్వాధీనం చేసుకున్న ఎద్దులను గోశాలకు తరలించినట్లు తెలిపారు. వాటిని తీసుకొచ్చిన ఖానాపూర్ కాలనీకి చెందిన మహ్మద్ కలీం ఉద్దీన్‌పై కేసు నమోదు చేశామన్నారు.

## మద్యం మత్తులో శివాజీ విగ్రహ జెండా ధ్వంసం

పెంబి, జూన్ 2: మద్యం మత్తులో ఒక వ్యక్తి శివాజీ విగ్రహం వద్ద ఉన్న కాషాయం జెండాను ధ్వంసం చేశాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మందపల్లి గ్రామానికి చెందిన చెవ్వ మోహన్ మద్యం మత్తులో ఆదివారం అర్ధరాత్రి మందపల్లి బస్టాండ్ సమీపంలో ఉన్న శివాజీ విగ్రహం వద్ద ఉన్న జెండాను ధ్వంసం చేశాడు. శివాజీ విగ్రహాన్ని ధ్వంసం చేయడానికి ప్రయత్నించాడు. వీడీసీ అధ్యక్షుడు సుంచు శంకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## నెల రోజులు గడిచినా డబ్బులు జమ కాలే..

తాంసి, జూన్ 2 : జొన్నలు కొనుగోలు జరిపి నెల రోజులు గడిచినా రైతుల అకౌంట్లలో డబ్బులు జమ కావట్లేదని బీఆర్ఎస్ మండల మాజీ కన్వీనర్ కృష్ణ అన్నారు. సోమవారం తహసీల్దార్ లక్ష్మీకు బీఆర్ఎస్ నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. రబీ పంట పెట్టుబడికి డబ్బులు రైతుల ఖాతాలో జమ చేసేలా చూడాలని కోరారు. ఇక్కడ నాయకులున్నారు.

నార్నూర్ : బీఆర్ఎస్ పార్టీ ఉద్యమకారులను శాలువాతో సన్మానించిన జడ్పీ మాజీ చైర్మన్ రాథోడ్ జనార్దన్

కార్యకర్తలతో కలిసి నృత్యం చేస్తున్న మాజీ మంత్రి జోగు రామన్న

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

- రెపరెపలాడిన ముప్పన్నెల జెండా
- వాడవాడనా సంబురాలు
- అమరవీరులకు ఘన నివాళి

**నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల వ్యాప్తంగా సోమవారం రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు ముప్పన్నెల జెండా ఎగురవేయగా.. వాడవాడనా కేక్‌లు కోసి, స్వీట్లు పంచిపెట్టి సంబురాలు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో అసువులు బాసిన అమరవీరులను స్మరించుకున్నారు. వారి త్యాగఫలితంగానే నేడు ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైందని కొనియాడారు. పోరాడి సాధించుకున్న తెలంగాణను పదేండ్లలోనే అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా నిలిపిన ఘనత తొలి సీఎం కేసీఆర్‌దేనని తెలిపారు. బీఆర్ఎస్ కార్యాలయాల్లో పార్టీ జెండాలు ఎగురవేసి, తెలంగాణ తల్లి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.**

నమస్తే నెట్‌వర్క్, జూన్ 2 : నిర్మల్ మండలంలోని కొండాపూర్ బీఆర్ఎస్ కార్యాలయంలో బీఆర్ఎస్ నిర్మల్ నియోజకవర్గ ఇన్‌చార్జి రాంకిషన్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఇక్కడ మాజీ జడ్పీ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, సీనియర్ నాయకులు భూషణ్‌రెడ్డి, నిర్మల్, లక్ష్మణచాంద కన్వీనర్లు మహేశ్‌రెడ్డి, కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ నాయకులున్నారు. కాగా, మండలంలోని పలు గ్రామాల నుంచి పలువురు పార్టీ కార్యాలయంలో రాంకిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో గులాబీ కండువా కప్పుకున్నారు. కుభీర్ మండలంలోని పార్టీ(బీ) చౌరస్తాలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి, పార్టీ జెండాను మండలాధ్యక్షుడు ఎన్నీల అనిల్ ఎగురవేశారు. పార్టీ ఉపాధ్యక్షుడు కందూర్ దత్తు, ఉద్యమకారుడు, బీఆర్ఎస్ నాయకుడు పుప్పాల పీరాజీ, మార్క్‌ఫెడ్ డైరెక్టర్, పీఏసీఎస్ చైర్మన్ రేకుల గంగాధర్, వైస్ చైర్మన్ మెంచు రమేశ్, మాజీ వైస్ ఎంపీపీ మొహియొద్దీన్, మాజీ ఎంపీటీసీ దొంతుల దేవీదాస్, తదితరులు పాల్గొన్నారు. భైంసా పట్టణంలో ప్రభుత్వ ఏరియా దవాఖానలో ఎమ్మెల్యే రామారావు పటేల్, బీఆర్ఎస్ కార్యాలయంలో ముథోల్ నియోజకవర్గ బీఆర్ఎస్ సమన్వయ సమితి సభ్యుడు విలాస్ గాదేవార్, మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్ జెండాను ఎగురవేశారు. కుంటాల మండల కేంద్రంలో జరిగిన వేడుకల్లో పార్టీ మండల కన్వీనర్ పడకంటి దత్తు, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దశరత్ పెంటవార్, మాజీ సర్పంచ్ దాసరి కిషన్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొంతల పోశెట్టి, మాజీ ఉప సర్పంచ్ రమేశ్, నరేశ్, కార్యకర్తలు పాల్గొన్నారు. ఉట్నూర్‌లోని తెలంగాణ తల్లి విగ్రహానికి మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి పంద్ర జైవంత్‌రావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్, నాయకులు రషీద్, రమేశ్, ముజీబ్, సోనేరావు, రాథోడ్ శ్యాం, జయచంద్ర, నాయకులున్నారు. నార్నూర్‌లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే బంగారు తెలంగాణ సాధ్యమని ఆదిలాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో పని చేస్తున్న ఉద్యమకారులను శాలువాతో సన్మానించారు. ఇక్కడ ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీరామ్ జాదవ్, మండలాధ్యక్షుడు మెస్రం హన్మంత్‌రావు, నార్నూర్ సహకార సంఘం చైర్మన్ ఆడె సురేష్, మాజీ ఎంపీపీ మెస్రం రూప్‌దేవ్, ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ వైస్ మాజీ చైర్మన్ తోడసం నాగోరావ్, సర్పంచ్ సంఘం మాజీ మండలాధ్యక్షుడు ఉర్వేత రూప్‌దేవ్, మాజీ సర్పంచ్‌లు, నాయకులున్నారు. జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయం, పోలీసు సాయుధ ముఖ్య కార్యాలయంలో ఎస్పీ అఖిల్ మహాజన్ సిబ్బంది సమక్షంలో పోలీసు గౌరవ వందనం స్వీకరించిన అనంతరం త్రివర్ణ పతాకం ఆవిష్కరించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ సురేందర్ రావు, ఏఎస్పీ ఉట్నూర్ కాజల్ సింగ్ ఐపీఎస్, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, సీహెచ్ నాగేందర్, ఇన్‌స్పెక్టర్లు సునీల్‌కుమార్, సీహెచ్ కరుణాకర్ రావు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు వెంకటి, తదితరులు పాల్గొన్నారు. ఉట్నూర్ మండలంలోని హస్నాపూర్ గ్రామంలో వివేకానంద యూత్ ఆధ్వర్యంలో వేములవాడ సీనియర్ సివిల్ జడ్జి జాదవ్ అజయ్ కుమార్ మొక్కలు నాటారు. ఇక్కడ కార్యదర్శి అజ్మీర విజయ్, జాదవ్ మధూకర్, మోతీలాల్ , ధర్నా, తుకారం, అజయ్, వసంత్, సుభాష్, రామేశ్వర్, పరశురాం, విష్ణు పటేల్, దేవురావు, యూత్ సభ్యులున్నారు.

ఆవిర్భావ వేడుకల సందర్భంగా కార్యాలయంలో పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం కుభీర్‌కు చెందిన ఉద్యమకారుడు పుప్పాల పీరాజీని బీఆర్ఎస్ నాయకులతో కలిసి శాలువాతో సత్కరించి స్వీట్లు తినిపించారు. ఈసందర్భంగా తెలంగాణ కోసం సాగిన ఉద్యమంలో ఆయన చేసిన సేవలు గుర్తు చేసుకున్నారు. వైస్ చైర్మన్ రమేశ్, అనిల్, లింగన్న, దేవీదాస్, అశ్వఖ్, మొహియొద్దీన్, గంగాధర్ నాయకులు పాల్గొన్నారు.

ఉట్నూర్ రూరల్ : మొక్కలు నాటుతున్న జడ్జి జాదవ్ అజయ్ కుమార్

### సుదీర్ఘ పోరాట ఫలితమే తెలంగాణ

- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

బోథ్, జూన్ 2 : తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో నినాదంతో 14 ఏండ్ల సుదీర్ఘ పోరాటం తర్వాత 2014 జూన్ 2న స్వరాష్ట్ర సాధించినట్లు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. సోమవారం బోథ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాల కోసం ఆనాడు కేసీఆర్ కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేసి పోరాటానికి సిద్ధమయ్యారన్నారు. 2001లో తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పాటు చేసి ఉద్యమాన్ని నడిపించారన్నారు. సాధించిన తెలంగాణను బంగారు తెలంగాణ దిశగా 10 సంవత్సరాలు అభివృద్ధి సాగిందన్నారు. కానీ ఈ సంవత్సర కాలంలో కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రాన్ని వెనక్కి నెట్టేసిందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఖానాపూర్ : పట్టణంలోని జగన్నాథ్ చౌరస్తాలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కడెం : జెండా ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ముథోల్‌లో : తెలంగాణ ఆవిర్భావ వేడుకలో నినదిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తానూర్ : హిప్నెల్లి గ్రామంలో తెలంగాణ ఆవిర్భావ కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

కుంటాల :తెలంగాణ తల్లికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ కన్వీనర్ దత్తు

## గిరిజనుల అభివృద్ధికి కృషి

- ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా

మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేస్తున్న పీవో, ఎమ్మెల్యే

ఉట్నూర్, జూన్2 : గిరిజనుల అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా అన్నారు. ఐటీడీఏలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జుతో కలిసి జాతీయజెండాను ఎగురవేసి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, 920 ప్రాథమిక పాఠశాలలో 12,408 మంది విద్యార్థులు, 133 ఆశ్రమ పాఠశాలలో 31,771 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారన్నారు. మహిళా శిశు సంక్షేమం ద్వారా ఉట్నూర్ పరిధిలోని 252 అంగన్‌వాడీల ద్వారా గిరిజన మహిళలకు, యువతులకు పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. స్కిల్ ట్రైనింగ్ కార్యక్రమాల ద్వారా యువతకు అన్ని రంగాలలో ఉపాధి అవకాశాలు పెంపొదిస్తున్నట్లు పేర్కొన్నారు.

బోథ్ : కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

### ప్రాణాలను ఫణంగా పెట్టి తెచ్చుకున్న తెలంగాణ ఇది

- మాజీ మంత్రి జోగు రామన్న

ఎదులాపురం, జూన్ 2: తెలంగాణ రాష్ట్రం ఎవరో ఇస్తే వచ్చింది కాదని ప్రాణాలను ఫణంగా పెట్టి తెచ్చుకున్నదని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకొని ఆదిలాబాద్ నియోజకవర్గంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మాజీ మంత్రి జోగు రామన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి.. అనంతరం జాతీయ జెండాతోపాటు పార్టీ జెండాను ఎగరవేశారు. అనంతరం అమరవీరుల స్తూపం వద్ద పూలను సమర్పించి నివాళులర్పించారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. బీఆర్ఎస్ కార్యాలయంలో కార్యకర్తలతో ఉత్సాహంగా పాల్గొని నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాణాలు ఫణంగా పెట్టి స్వరాష్ట్రాన్ని సాధించారని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో భారతదేశంలో నంబర్ వన్‌గా తీర్చిదిద్దారన్నారు. కార్యక్రమంలో రావుత్ మనోహర్, యూనిస్ అక్బాని, పట్టణాధ్యక్షుడు అజయ్, మెట్టు ప్రహ్లాద్, ఘంద్రత్ రమేశ్, రాజన్న, సేవ్వా జగదీష్, సలీమ్, దాసరి రమేశ్, పరమేశ్వర్, కస్తాల ప్రేమల, స్వరూపారాణి, తదితరులు పాల్గొన్నారు.

బాసర: ట్రిపుల్ ఐటీలో జెండా ఆవిష్కరిస్తున్న వీసీ

సోన్: బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న రాంకిషన్‌రెడ్డి

## స్టేజిపై సలహాదారు మనవడు

రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం ఆదిలాబాద్ కలెక్టర్ ప్రాంగణంలో నిర్వహించిన వేడుకల్లో ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వెల్ఫేర్ సలహాదారు షబ్బీర్ అలీ హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించి రాష్ట్ర ప్రభుత్వ ప్రగతిని తెలియజేశారు. షబ్బీర్ అలీ మనవడు కూడా అక్కడ ఏర్పాటు చేసిన స్టేజిపై ఉన్నతాధికారుల పక్కన కూర్చీలో కూర్చున్నాడు. అనంతరం మీటింగ్ హాల్‌లో ఏర్పాటు చేసిన తేనేటీ విందులో కూడా అధికారుల పక్కనే కూర్చున్నాడు. మంత్రి మనవడి హల్‌చల్‌ను పలువురు అధికారులతోపాటు జనం చర్చించుకున్నారు.

- ఆదిలాబాద్ ఫొటోగ్రాఫర్

కార్యక్రమ స్టేజిపై ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మనవడు



ఉట్నూర్ : జెండా ఎగురవేస్తున్న మాజీ ఎంపీపీ పీజేఆర్

కుభీర్ : కుభీర్‌లో ఉద్యమకారుడు పుప్పాల పీరాజీని సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కుభీర్ : తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించి నినాదాలు చేస్తున్న నాయకులు

## ఉద్యమ కారులకు న్యాయం చేయాలి

భైంసా, జూన్, 2 : తెలంగాణ ఉద్యమ కారులకు న్యాయం చేయాలని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం నిర్మల్ జిల్లా అధ్యక్షుడు ముష్కం రామకృష్ణ గౌడ్ అన్నారు. సోమవారం ఉద్యమ కారుల సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుత పాలకులు అందాల పోటీల పేరుతో వేల కోట్ల రూపాయలు ఎవరి పాలు చేస్తున్నారో సమాధానం చెప్పాలన్నారు. ఉద్యమకారులను ఆదుకుంటామని చెప్పి ఇప్పటికీ ఉద్యమకారులకు ఎలాంటి సమస్య పరిష్కరించలేదన్నారు. ఇక్కడ ఉద్యమకారులు రాంచందర్, పుండలిక్ రావు, సాయినాథ్, తదితరులు ఉన్నారు.

## నూతన ఎంపీడీవోకు సన్మానం

కుభీర్, జూన్ 2 : కుభీర్‌లోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నూతనంగా ఉద్యోగ బాధ్యతలు తీసుకున్న సాగర్‌రెడ్డిని బీఆర్ఎస్ మండల నాయకులు శాలువాతో సత్కరించారు. ఇక్కడ పార్టీ మండలాధ్యక్షుడు ఎన్నీల అనిల్, పీఏసీఎస్ చైర్మన్ రేకుల గంగాచరణ్, వైస్ ఎంపీపీ మొహియొద్దీన్, ఉద్యమ నాయకుడు పుప్పాల పీరాజీ, దేవీదాస్, మెంచు రమేశ్, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తులు ఆహ్వానం

ఎదులాపురం,జూన్2: బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ 2025-26 విద్యా సంవత్సరానికి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ రాజర్షి షా ఒక ప్రకటనలో తెలియజేశారు. ఎంపికైన పాఠశాలలో 1వ తరగతి (డే స్కాలర్), 5వ తరగతి(రెసిడెన్షియల్)లో ప్రవేశం కోసం అర్హతగల ఎస్సీ విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఈనెల 16వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే జిల్లా ఎస్సీ అభివృద్ధి కార్యాలయంలో సమర్పించాలన్నారు. వివరాల కోసం 8074806861(ఆదిలాబాద్),9490740046(ఉట్నూర్)నంబర్లలో సంప్రదించాలన్నారు.

## మద్యానికి బానిసై ఒకరి ఆత్మహత్య

ముథోల్, జూన్, 2 : మండలంలోని బ్రహ్మణ్‌గావ్ గ్రామానికి చెందిన జొల పెద్ద పోతన్న (58) మద్యానికి బానిసై జీవితంపై విరక్తి చెంది చెరువులో పడి ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్ఐ పెర్సిస్ తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం, పోతన్న ఆదివారం సాయంత్రం ఇంట్లో నుంచి వెళ్లి, రాత్రయినా రాలేదని తెలిపారు. ఉదయం చెరువు కట్టపై ఆన వాళ్లు కనబడడంతో చెరువులో చూడగా మృతదేహం కనిపించినట్లు వివరించారు. కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## మొక్కలను నరికితే కఠిన చర్యలు

లక్ష్మణచాంద, జూన్ 2 : హరితహారంలో భాగంగా నాటిన మొక్కలను నరికితే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని ఎంపీడీవో రాధ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని చామన్ పెల్లి పంచాయతీ పరిధిలో లక్ష్మణచాందకు వెళ్లే రహదారికి ఇరువైపులా నాటిన మొక్కలను కొందరు వ్యక్తులు కొట్టివేసారు. సమాచారం తెలుసుకున్న ఎంపీడీవో సంఘటన స్థలాన్ని పరిశీలించారు. బాధ్యులపై అటవీ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఆమె వెంట పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## 108లో మహిళ ప్రసవం

బజార్‌హత్నూర్, జూన్ 2 : బజార్‌హత్నూర్ గ్రామానికి చెదిన గర్భిణీ కదం మానస సోమవారం 108లో ప్రసవించింది. వివరాలిలా ఉన్నాయి, బజార్‌హత్నూర్ గ్రామానికి చెందిన గర్భిణీ కదం మానస నెలలు నిండి పురిటినొప్పులు రావడంతో కుటుంబీకులు 108కి కాల్ చేశారు.108లో జిల్లా కేంద్రంలోని రిమ్స్‌కు తరలించే క్రమంలో పురిటినొప్పులు ఎక్కువకాడంతో మార్గమధ్యలోనే ఇద్దరు కవల పిల్లలకు జన్మనించింది. తల్లిబిడ్డలు ఆరోగ్యవంతంగా ఉన్నారని 108ఈఎంటీ సతీశ్, ఫైలెట్ రాజారాం తెలిపారు.

## రైతు సంక్షేమం మరిచిన కాంగ్రెస్ సర్కార్

తాంసి, జూన్ 2 : కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని మరిచిపోయిందని మాజీ జడ్పీటీసీ కుమ్ర సుధాకర్ అన్నారు. సోమవారం భీంపూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులతో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జొన్నలు కొనుగోలు కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. గత సర్కారు హయాంలో కేసీఆర్ సకాలంలో రైతు బంధు ఇచ్చేవారని, దానితో పెట్టుబడికి సరిపోయేదని ఆయనన్నారు. ఇక్కడ మండల కన్వీనర్ నాగయ్య యాదవ్, లింబాజీ, సంతోష్, అనిల్, బాదర్, స్వామి,ప్రవీణ్,రవీందర్ పాల్గొన్నారు.

## జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో మెరుగైన ర్యాంకు

కుంటాల, జూన్, 2 : దేశంలోని ప్రతిష్టాత్మక ఐఐటీల్లో బీ టెక్, బీఎస్, ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సుల్లో ప్రవేశాలకు ఐఐటీ కాన్పూర్ నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్‌డ్ 2025 ఫలితాలు సోమవారం వెలువడ్డాయి. కుంటాలకు చెందిన అట్టోలి రుతిక్‌కుమార్ సీఆర్ఎల్ 874వ ర్యాంకు, ఓబీసీ కేటగిరిలో 137వ ర్యాంకు సాధించి ప్రతిభను చాటాడు. రుతిక్‌ను కుటుంబ సభ్యులు, పలువురు అభినందించారు. అభ్యర్థి తండ్రి అట్టోలి సంజీవ్ ప్రభుత్వ ఉద్యోగి, తల్లి ప్రభుత్వ కాంట్రాక్ట్ ఉద్యోగిగా పనిచేస్తున్నారు.

## ఏజెన్సీ డీఎస్సీ నిర్వహించాలని పీవోకు వినతి

ఉట్నూర్, జూన్ 2 : ఏజెన్సీలో గిరిజన డీఎస్సీ నిర్వహించాలని నిరుద్యోగుల జేఏసీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు జాదవ్ సోమేశ్ అన్నారు. సోమవారం పీవో ఖుష్బూగుప్తాకు వినతిపత్రం సమర్పించారు. 12